# योग्यता

अन्तरराष्ट्रीय त्रैमासिक शोध पत्रिका


आज़ादी का अमृत महोत्सव



आजादी का अमृत महोत्सव के सु अवसर पर
उत्तर प्रदेश भाषा संस्थान, लखनऊ के व्दारा प्रायोजित

**TWO DAY NATIONAL CONFERENCE PROCEEDINGS**

## समकालीन कविता में सामाजिक समरसता और मानवमूल्य

## SOCIAL HARMONY & HUMAN VALUES IN CONTEMPORARY POETRY

## సమకాలీన కవితలలో సామాజిక సమరసత మరియు మానవ విలువలు


कार्यकारी संपादक :

डॉ. हरि राम प्रसाद पसुपुलेटी



Volume : 1 Edition : April - June 2022 ISSN : 2348 - 4225


- Social Sciences • Humanities
- Commerce & Management
- Language and Literature
- Law • Art • Development Studies


*Yogyatha*

*International Referred Research Journal*



Editor : Dr. D. Satya Latha

# తిలక్ కవిత్వం - అనుభూతివాదం

డా|| టి. ఆశీర్వాదం
తెలుగు అధ్యాపకులు
పి. ఆర్. ప్రభుత్వ కళాశాల (అ)
కాకినాడ

అనుభూతి అనేది ఏ కవుల రచనల్లోనైనా, ఏవాదంలోనైనా, ఏ ఉద్యమంలోనైనా, ఏ కవితా యుగంలోనైనా, అంతర్లీనంగా వుంటుంది. అసలు విషయం ఏమంటే కవి అనుభూతే కవిత్వంగా వుంటుంది. ప్రాచీనకాలంలో కవిత్వం సహృదయ పాఠకులకు అనుభూతి కలిగిస్తేచాలు. ఆధునిక కాలంలో అలా కాదు. తప్పనిసరిగా అనుభూతికి కూడా విశిష్టస్థానం కలిపించబడింది.

అనుభూతి కవిత్వం అంటే అనుభూతికి సంబంధించిన కవిత్వమనీ, అనుభూతి కోసం ప్రాధాన్యతనిచ్చే కవిత్వమని అర్థం. కవితాను అనుభూతిపొంది, దాన్ని కవిత్వంలో చక్కగా అవిష్కరిస్తాడు. అనుభూతి కోసం అన్వేషిస్తూ దాన్ని సాహితీ జగత్తులో సాక్షాత్కరింపచేయడానికి ప్రయత్నం చేస్తాడు. అప్పుడే అది అనుభూతి కవిత్వం అవుతుంది. ఒక్కమాటలో చెప్పాలంటే భావ చిత్రాలు కాని, పదబంధాలు కానీ, పరిస్థితులుకానీ ఏ విషయమైనా పరవాలేవు. అయితే కవి అనుభవంతో చెప్పాలని అనుకున్నాడో ఆ అనుభూతి సహృదయ పాఠకుడికి కలిగేలా చేయడమే అనుభూతి కవిత్వం అవుతుంది.

తెలుగులో అనుభూతివాద కవులుగా పేరు పొందినవారు ఎందరో వున్నారు. అందులో ముఖ్యులు తిలక్, చలం, శేషేంద్ర, ఆర్.ఎస్. సుదర్శనం, ఇస్మాయిల్, మాదిరాజు రంగారావు, అరిపిరాల విశ్వం, వేగుంట మోహన్ ప్రసాద్, దుర్గానంద్, చిన వీరభద్రుడు, ఇంద్రకంటి శ్రీకాంతశర్మ, వైరాములు, అజంతా, కొత్తపల్లి శ్రీమన్నారాయణ, రేవతి మొదలైన వారి కవిత్వంలో అనుభూతి వాదం చోటు చేసుకుంది. అనుభూతి వాదాన్ని గుంటూరు శేషేంద్రశర్మ కోవెల సుప్రసన్నాచార్య, మాదిరాజు రంగారావు, ముదిగొండ వీరభద్రయ్య, జి.వి. సుబ్రహ్మణ్యం, అద్దేపల్లి రామమోహనరావు మొదలైన విమర్శకులు దీన్ని ఒక శాఖగా గుర్తించారు.

అనుభూతి కవితగా గుర్తు పట్టడానికి ప్రధానమైన లక్షణం కవిత చదివిన తర్వాత మిగిలేవి ఒక సందేశం. అది హృదయానికి హత్తుకొనే అనిర్వచనీయమైన అనిర్థిష్టమైన అనుభూతిగవ మిగలాలి.

అనుభూతి బుద్ధితో అర్థం చేసుకునేది కాదు. కొన్ని పరిస్థితుల్ని కల్పించి, ఇతరుల్లో అనుభూతి కలిగే ప్రయత్నం వరకూ మనం చేయవచ్చు. అప్పుడు కూడా వాళ్ళు పొందినట్లు నమ్మి ఊరుకుంటే మనం ఏమి చెయ్యలేం. అది నమ్మకమే అవుతుంది. అనుభూతి కవిత్వానికి సంగీతంతో అవసరం లేదు. అనుభూతి కవిత్వంలో అనుభూతి నిర్దేశం పాఠకుడికే వదిలి పెడుతుంది.

బాల గంగాధర్ తిలక్ "అమృతం కురిసిన రాత్రి"లో అనుభూతివాదం చోటు చేసుకుంది. అనుభూతిని మొట్టమొదటిసారిగా కుందుర్తి అంజనేయులు గుర్తించారు. కుందుర్తి "అమృతం కురిసిన రాత్రి"కి రాసిన పీఠికలో తిలక్ తాను అనుభూతివాదినని బల్లగుద్ది చెప్పుకున్నాడు. అనుభూతివాదంలో వ్యక్తి ప్రాధాన్యం వుంటుంది. అతని అనుభూతల అభివ్యక్తికే ప్రాముఖ్యం వుంటుంది. తిలక్ అనుభూతి వాదాన్ని గూర్చి అద్దేపల్లి రామమోహన్‌రావుగారు తిలక్ రిసన "అమృతం కురిసిన రాత్రి" అనే గేయంలో మనసులోని అనుభూతిల్ని అక్షర కల్పన చేయడంలో అపూర్వ విజయం సాధించాడు. దీన్నే అనుభూతివాదం అంటారని అద్దేపల్లివారు అన్నారు.

తిలక్ "అమృతం కురిసిన రాత్రి" సహృదయ పాఠకునికి అనుభావాన్ని అనుభూతిని అందించిందని చెప్పక తప్పదు. "అమృతం కురిసిన రాత్రి"లో తిలక్ ఇలా అంటాడు.

> "కవిత కొత్త అనుభవాల, కాంతి పేటికను తెరవాలి కదిలించాలి
> ప్రతిమాటకు శక్తి ఉంది, ఔచిత్యం ఉంది
> గులకరాళ్ళ డబ్బాను మ్రోగించి గొప్ప సంగీతమని దబాయించు
> అలిగి నన్ను శపించకు అన్నా! నీమీద నాకు కోపం లేదు"

అంటూ సరళమైన భావాల స్పందనయే అనుభూతిగా తిలక్ పద్యం ద్వారా చెప్పాడు.

> "కవిత ఉన్నప్పుడే నవత రాణిస్తుంది
> అసలు కవితలోనే నవత కూడా ఉంది
> కానీ మోడ్రన్‌గా ఉందామని, ఏదో అందామనీ
> తనకే తెలియని అస్పష్ట అనుభూతిని
> అర్థంలేని ఇమేజరీతో కలగాపులగం చేయక
> అని చెప్తూ
> ఎందుకు బాధిస్తావు నన్ను
> బాధపడతావు నువ్వు"

అంటూ తిలక్ అనుభూతి లోనవుతాడు.

తిలక్ అనుభూతి వాదంలో రెండు ప్రత్యేక దృక్పథాలు కనిపిస్తాయి. నూత్నమైన అనుభవాలు అక్షర రూపం దాల్చాలి. మరోకటి పాఠకునిక అనుభూతి హృదయానికి పట్టి వేసేదిగా హత్తుకోవాలి. ఈ రెండూ లక్ష్యాల్ని సాధించడమే తిలక్ అనుభూతి దృక్పథం. అనుభూతి దిక్కుల్ని అధిగమించి దిగంతాల అవల వరకు వ్యాపించాలి.

"నీవు లేవు - నీపాట వుంది" ఇలా నాయిక పాడిన పాట క్రమముగా తనను దిగంతాలకు విసిరేసే దాక వేళ్ళి ముగింపులో "ఆకుపచ్చని భూమికి గిరులకు, ఝరులకు సమస్త సృష్టికి ఒకే శ్వాస కనుగొనివేళ...." అనే అనుభూతి కవికి మిగుల్చుతుంది.

శ్రీశ్రీ అనుయాయులు కవిత్వ కొరడా పుచ్చుకొని ఝుడిపించారు. తిలక్ ప్రభృతులు కన్నీళ్ళు తుడిచి ఆనందపు చలువ కళ్ళజోళ్ళిచ్చి కరుణతో అంతరాంతర జ్యోతిస్సీమల్లో దాగుండిన కవితా రత్నాలను చూపించారు. తిలక్‌ది అనుభూతి కవిత్వం. అది వైయుక్తికం సామూహిక అనుభూతి అంటూ ఏదీ లేదు. తిలక్ కవిత్వాన్ని కొట్టి పారేయడానికి చాలా మంది మార్క్సిస్టు విమర్శకులు తమ ఆయుధాలతో ప్రయత్నించారు. కాని తిలక్ కవిత్వం చావలేదు. తిలక్ మార్గంలో కవిత్వం నడిచింది. నడుస్తోంది కూడా. మార్క్సిస్టు కవుల్లో లేని విశేష సౌందర్యాక్షకర్షణ తిలక్ కవిత్వంలో వుంది. మంచి కవులంటే మార్క్సిస్టులకు మంట, తన కవిత్వం గురించి తానే రాసుకున్నారు.

నా అక్షరాలు కన్నీటి జడులలో తడిసే
నా అక్షరాలు ప్రజాశక్తులు వహించే విజయ ఐవరాతాలు
నా అక్షరాలు వెన్నెలలో ఆడుకునే అందమైన ఆడపిల్లలు.

అంటూ కరుణ, మానవత్వమూ, సౌందర్యమూ ఈ మూడు ప్రాతిపదికలుగా ఆదర్శాన్ని ఆలోచనల్ని నిర్మించుకున్నాడు. సకల వాదాలను నిరాకరించాడు. ఒక పార్టీ లేదా ఒక సిద్ధాంతానికి లోబడి అమ్ముడు పోయి రాసిన కవిత్వం అది కవిత్వం కాదు.

"అమృతం తాగినవాడు గనుక నిత్యయౌవనుడు. ఆనందమయుడు కోటి పువ్వుల్ని పూస్తాడు. కోటి నవ్వులు వెదజల్లుతాడు" (చావులేనిపాట) ధాత్రీ జనని గుండె మీద యుద్ధపు కొరకంచుల ఎర్రని రవ్వల్ని చూపించాడు (1944 పిలుపు) 'టు లాన్' కవితలో అక్కడలేని రంగుల ఈకలు దులుపుకొని కవితా విహంగం ఆకాశ విహారానికి లేచే చిన్నెలు కనబడతాయి చూడండి.

అది నవంబరు పంద్రెండవ తేది
దెబ్బతిన్న ఫ్రెంచి దేశం విప్పిచూసిన
రక్తపు మరకల ధాతీ
మండి మండి బాడదమై సాగిన రేగిన
అవజ్ఞా జ్యోతి.

కాలం పాడు నుయ్యిలా కనిపించింది. పాడునుయ్యి పతనానికి మణానికి సంకేతంగా బైరాగి కవిత్వంలోను ప్రయోగించాడు.

"ప్రకటన" కవిత ఉత్కంఠతో చదివిన తర్వాత చివరకు తెలుస్తుంది. ఈ హడావుడి అంతా శాంతి కోసం అని గొంగళిపురుగు మనస్తత్వాన్ని చక్కగా చిత్రించాడు. శిఖరారోహన మంచి వచన కవిత. సత్య సౌందర్యాన్వేషణ ఒక శిఖరోహన అన్నాడు. కాలం విసిరే సవాల్‌ను సహసవంతుడే అందుకుంటాడు. సామాజిక వాస్తవికతను గుర్తించాడు. ఆకలీరోగం రణం ప్రణం ఏదయినా కొంత మంది అవివేకులు స్వార్థపరులు కలిగించిన ఫలితమన్నాడు. సాహసికానివాడు జీవన సమరానికి స్వర్గానికి పనికిరాడని తేల్చిచెప్పాడు. కాస్మాపాలిటన్ కనుక్కున్న రహస్యం దేవుడు మానవుడు వీరిద్దరే ఈ అనంద విశ్వంలో మూర్ఖులు ఏ కోణం నుంచి చూసినా వారిద్దరే మిజరబుల్ ఫెయిల్యూర్స్. ప్రపంచాన్ని వీరిద్దరూ, ఏమీ చేయలేక పోతున్నారు. దుర్మార్గానిదే పై చేయిగా వుంది. మంచితనం వంచించబడుతోంది. తుపాకులతో కాల్చినా మరింత శక్తివంతంగా పుట్టుకస్తోంది దుర్మార్గం. నగరంలో హత్య, నగరంపై పీడనీడ వంటి కవితల్లో నగర నాగరికత పట్ల విముఖతే కనిపిస్తుంది.

స్వేచ్ఛాజీవిగా వున్నప్పుడే ఉత్తమ కవిత్వం వెలువడింది. అందరి మన్ననలు పొందగలిగింది. తిలక్ అభ్యుదయ కవిత్వం రాసినా అందంగానేవుంది. సమాజం నిత్యజీవితంలో అలసి సొలసి అలవాటును అస్వతంత్రతనే కౌగిలించుకుని అధైర్యంతో ముడుచుకు పోయి పడుకుని సమాప్తి చెందింది. కవి ఒక్కడే అమృతం తాగి తిరిగొచ్చాడు అమరుడయ్యాడు. మనల్ని పట్టుకొని తీసుకెళ్ళి అదృశ్యాల్ని కళ్ళకు కట్టినట్టు చూపిస్తాడు.

సంకుచితమైన జాతి, మతాల సరిహద్దుల్ని చెరిపేసి అకుంఠితమైన మానవీయ పతాకను ఎగురేశాడు. ఎంతో మంది నవకవులు ఈ కవి వచస్సవిత్ర కాంతిపూరంలో స్వేచ్ఛగా జలకాలాడాడు. అభ్యుదయ కవుల ఆదర్శం కవిత్వంలోనూ దేశంలోనూ విఫలమై పోయింది. తిలక్ కవిత్వం దిక్కుతోచని పాంథులకు నీడనిచ్చే వృక్షమయింది. పానశాల అయింది. ఉదారతాశీలా గల మానవలోకాన్ని తిలక్ వలచిందీ, అభిలషించిందీను. ఆర్తగీతం తిలక్ బుద్ధి వైశాల్యాన్నే గాక సూక్ష్మబుద్ధినీ ప్రకటితం చేస్తుంది. హృదయ విదారకమైన దృశ్యాలను చూపించేడు. ఎడదమోడియింది. మానవతలేని లోకాల్ని స్తుతించలేనన్నాడు. ఆ ఆర్తి ఏ సౌధాంతరరాలకూ పయనించదు. ఏ రాజకీకవేత్త గుండెలను స్పృశించదు. వివేకానందుడు, రవీంద్రుడు, మహాత్ముడు ముగ్గురూ కనిపిస్తారు. ఈ సమాజంలో దోషాలను చూపించాడు. ఎలా వుంటే శాంతి తనకు కలుగుతుందో చెప్పాడు.

"నేను కాని నేను" కవితలో ఒక నిశార్థ భాగంలో నక్షత్ర నివహగనం ఓరగా భూమ్మీదకు వొంగి తనకు ఏదో రహస్యం చెబుతుంది. ఒంటరిగా రాసుకుటూన్నప్పుడు హృదయ స్పందన వినిపిస్తుంది. కళ్ళ చివర నేను కాని నేను నీలపు దూరాన్ని ముడివేసుకుంటూ గొణుక్కుంటూ పాడుకుంటూ ఏదో రాసుకుంటాడు. ఆశాశం నక్షత్రాల్ని జారవిడవడం అంటే కవికి కవితా నక్షత్రాల్ని యివ్వడం.

తిలక్ కవిత్వంలో తాత్విక భావాలు అక్కడక్కడా కనిపిస్తాయి. 'ద్వైతం' కవితలో మధ్వాచార్యుడు ప్రవచించిన ద్వైతానికి నకలుకాదు. జీవాత్మ పరమాత్మల తాదాత్మ్యతను అంగీకరించలేదు.

నేను ప్రాకృతికమైన ఆకలినీ పాశవికమైన కామాన్నీ
భరించలేక జుట్టు పీక్కుంటాను
నీకు సత్యం సత్పదార్థం అర్థవంతం సంతతప్రకాశం
నాకు నిజం భయంకరం అర్థవిహీనం అసంపూర్ణం
ఏ కేంద్రంలో మన మిద్దరం కలుసుకోవడం?
జంతు సహజమైన ప్రకృతికి పారమార్థిక సత్యానికి పొత్తు లేదన్నాడు.

ప్లస్ యింటూ మైనస్, మైనస్ యింటూ ప్లస్ కవితలో సంప్రదాయక తాత్విక దృష్టి కనిపించదు.

దేవుడికీ మానవుడికి ఎప్పుడూ సరిపడని దాంపత్యం
ఇద్దరికి విడాకులు ఏ కోర్టూ యివ్వలేదు విచిత్రం
సుదీర్ఘ వలయంలాంటి కాలం చుట్టూ ఒకరినొకరు
అదే పనిగా తరుముకుంటూ తిరుగుతుంటారు

ఆధునిక కవుల అనుభూతిలో భావుకత, తాత్త్విక వేదనా భారమూ తాత్విక ఆలోచనా భారము ప్రబలంగా తిలక్‌లో వున్నాయి. ఏది రాసినా అపూరూపమయిన కవితా సౌరభంతో సమ్మోహితుల్ని చేయగల శక్తి తిలక్‌కు వుంది.